ప్రజాశక్తి

గురువారం 28 సెప్టెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఊరూ వాడను కదిలిస్తూ..

ఉత్సాహంగా ఉక్కు రక్షణ యాత్ర

◆ ఎనిమిదో రోజుకు 1200 కిలోమీటర్లు ◆ అన్ని తరగతుల నుంచీ విశేష మద్దతు
◆ స్టీల్‌ప్లాంట్ కోసం ఉద్యమించని పార్టీలను ఓడించాలని సిపిఎం నేతలు గఫూర్, లోకనాథం పిలుపు

రాంబిల్లిలో నిర్వహించిన సభలో గఫూర్, లోకనాథం, తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం చేపట్టిన బైక్‌యాత్ర బుధవారానికి ఎనిమిదో రోజుకు చేరింది. ఈ నెల 20న విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ యాత్ర విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు (పాడేరు డివిజన్) జిల్లాల మీదుగా అనకాపల్లికి చేరుకుని మంగళ, బుధవారాల్లో ఆ జిల్లా ప్రజానీకాన్ని ఉక్కు పోరుకు సన్నద్ధం చేసింది. బుధవారం నక్కపల్లి, అడ్డురోడ్, యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, అనకాపల్లి, లంకెలపాలెం, విశాఖపట్నం జిల్లా అగనంపూడి మీదుగా ఉక్కు టౌన్‌షిప్‌నకు వచ్చింది. 8వ రోజు నాటికి 1200 కిలోమీటర్ల మైలురాయిని యాత్ర చేరుకుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం నేతృత్వంలోని బైక్ యాత్ర బృందానికి వివిధ తరగతుల ప్రజల మద్దతు దక్కుతోంది. గ్రామాల గుండా వెళ్లిన బైక్ యాత్రా బృందంపై పూలు జల్లి, హారతులద్ది సాగనంపుతున్నారు.

అలసటను లెక్క చేయకుండా ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవాలన్న సంకల్పంతో యాత్ర ముందుకు సాగుతోంది. ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకానికి పెడుతున్న మోడీ ప్రభుత్వ కుట్రలను ప్రజలకు నేతలు విడమర్చి చెబుతున్నారు. ప్రయివేటీకరిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎలా తగ్గుతాయో, ఈ ప్రాంత అభివృద్ధికి నష్టం ఎలా జరగబోతుందో వివరిస్తున్నారు. ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు, ప్రదర్శనలు ఆలోచింపజేస్తున్నాయి. అనేక చోట్ల విద్యార్థులు సభకు వచ్చి తమ సంఘీభావం తెలిపారు. బుధవారం జరిగిన బైక్ యాత్రలో పలుచోట్ల సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడారు.

అనకాపల్లి : బైపాస్ రోడ్డులో సిపిఎం శ్రేణులు, కార్మికులు, ప్రజలు పూల వర్షంతో యాత్రా బృందానికి స్వాగతం పలికారు. అనంతరం యాత్ర ఆర్‌టిసి కాంప్లెక్స్ మెయిన్ రోడ్డు మీదుగా పాత బెల్లం మార్కెట్ వద్దకు చేరుకుంది. అనంతరం ప్రజలనుద్దేశించి గఫూర్ మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో మోడీ సర్కారుకు సహకరిస్తున్న మిగతా 2లో..

యలమంచిలిలో నాయకుల ప్రసంగాలను ఆసక్తిగా వింటున్న విద్యార్థులు

ఎన్నికల వేళ జివిఎల్ బూటకపు మాటలు

- కెఎ.పాల్ విమర్శ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహా రావు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై బూటకపు నాటకానికి తెరలేపారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కెఎ.పాల్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు వ్యతిరేకంగా తాను వేసిన కోర్టు కేసును వెనక్కి తీసుకుంటే రూ.వెయ్యి కోట్లును అదానీ ద్వారా ఇస్తామని కొందరు ఆఫర్ చేశారని తెలిపారు. ప్రస్తుతానికి స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆగిందని చెప్పిన జివిఎల్ ఎప్పుడు అమ్ముతారో కూడా చెప్పాలన్నారు. ఇప్పటికే 33 వేల ఎకరాల స్టీల్‌ప్లాంట్ భూములలో సగం అమ్మేసారని, ఇప్పుడు కేవలం 18 వేల ఎకరాల భూములు మాత్రమే ఉన్నాయని అన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియకుండా మోడీ మీడియాను కంట్రోల్ చేస్తున్నాడని అన్నారు. ఆనాడు పార్లమెంట్‌లోని ఎంపీలంతా ఒక్కటై రాజీనామా చేసి ఇందిరాగాంధీ మెడలు వంచి ఎలా స్టీల్ ప్లాంట్‌ను సాధించుకున్నారో అదేవిధంగా నేడు ప్రస్తుత పాలక ప్రతిపక్ష ఎంపీలంతా ఒక్కటై రాజీనామా చేసి మోడీ చేత స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణపై స్పష్టమయిన ప్రకటన చేసేలా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

శిక్షణాంశాలను అమలుపర్చాలి : డిఇఒ చంద్రకళ

▶ వార్త 3లో..

దిశా సఖి సెంటర్ ఉద్యోగులకు వేతన బకాయిలు చెల్లించాలి

▶ వార్త 8లో..

ఘనంగా జాషువా జయంతి వేడుకలు

▶ వార్త 2లో..

విశాఖలోని ఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన వామపక్ష పార్టీల నాయకులు

విద్యుత్ భారాలపై వామపక్షాల నిరసనలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టిన నేతలు వార్త 4లో..

సంగీతానుబంధ కోర్సులతో ఎయుకు గుర్తింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సంగీతానుబంధ కోర్సులు అందిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం తన ప్రత్యేకతను నిలుపుకుంటోందని ప్రముఖ సంగీత దర్శకుడు, సౌండ్ ఇంజినీర్, గాయకుడు సన్నీ ఎంఆర్ అన్నారు. బుధవారం ఉదయం ఎయులో సెయింట్ లూక్స్ ఆడియో ఇంజినీరింగ్ మ్యూజిక్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆడియో ల్యాబ్, వీడియో ఎడిటింగ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్‌లను ఎయు రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సన్నీ మాట్లాడుతూ నేడు సంగీతానికి సంబంధించిన అనుబంధ రంగాలు ఎంతగానో అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. ఈ రంగంలో రాణించాలని భావించే యువతకు ఆంధ్ర విశ్వవిద్యాలయం – సెయింట్ లూక్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అధునాతన రికార్డింగ్ ల్యాబ్ వారు అందించే శిక్షణ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని అన్నారు. నేడు మీడియా రంగం ఎంతగానో అభివృద్ధి చెందిందని, యువతకు ఉపాధి అవకాశాలు మిగతా 2లో..

పకడ్బందీగా జగనన్న ఆరోగ్య సురక్ష

విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై జిల్లా వైద్యాధికారులు, జివిఎంసి జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, పలు శాఖల అధికారులతో వెబ్‌ఎక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తారని, అందుకు సంబంధించి వాలంటీర్లు ఇంటింటి సర్వేను శత శాతం తప్పక పూర్తి చేయాలని అన్నారు. ప్రతి వాలంటీరు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరుగు రెండు రోజులు ముందుగా ప్రతి ఇంటికీ వెళ్లి క్యాంపు వివరాలు తెలియజేయాలన్నారు. ఇంటింటి సర్వే సమయంలో ప్రతి సిటిజన్ నుంచి

జిల్లా, మండల స్థాయి అధికారులతో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేయించాలని తెలిపారు. సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్‌ఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు వాలంటీర్ల సహకారంతో ఇంటింటి సర్వే నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్లను తప్పనిసరిగా పంపిణీ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఉత్సాహంగా ఉక్కు రక్షణ యాత్ర

పార్టీలకు రానున్న కాలంలో బుద్ధి చెప్పాలన్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలు రావాలన్నా, రిజర్వేషన్లు అమలు కావాలన్నా ప్రభుత్వ రంగం ఉండాలన్నారు. ప్లాంట్ కోసం ప్రజలను కలుపుకుంటూ సిపిఎం ముందుకు సాగుతుందన్నారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకునేందుకు యువత, విద్యార్థులు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, నాయకులు ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, పెద్ద సంఖ్యలో కార్మికులు, ముఠా కార్మికులు, స్కీం వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

'ఉక్కు' పోరాట గీతాలతో ఆకట్టుకున్న ప్రజానాట్య మండలి కళాకారులు

ఎస్.రాయవరం : అడ్డురోడ్డు సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి లోకనాథం, జగన పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం సాగిన యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కన్వీనర్ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

యలమంచిలి : యలమంచిలి బస్ కాంప్లెక్స్ సమీపంలో సభ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులను ఉద్దేశించి గఫూర్, లోకనాథం మాట్లాడారు. ముఖ్యంగా లోకనాథం విశాఖ ఉక్కు ఆవిర్భావ చరిత్రను విద్యార్థులకు విశదీకరించారు. ప్లాంట్ మనుగడను కాలరాయడానికి పూనుకున్న మోడీ విధానాలపై యుద్ధం ప్రకటించాలన్నారు. ఉక్కు కర్మాగారాన్ని అమ్మేయడానికి పూనుకున్న బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడానికి సైతం వైసిపి, టిడిపి, జనసేనలు ముందుకు రావడం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జగన్, ఎం.అప్పలరాజు, కర్రి అప్పారావు, బుద్ధ రంగారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు రమణ మాట్లాడారు.

అచ్యుతాపురం : బైక్ యాత్రకు సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్.రాము ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో నాయకుల ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. యాత్రా బృందం వెంట సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, కాంద్రేగుల రామసదాశివరావు, కె.సోమినాయుడు, ఎస్.కనుమ నాయుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధి బి.రామ్ కుమార్, ఐద్వా మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలో యాత్రకు అపూర్వ స్వాగతం లభించింది. దారిపొడవునా యాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలపై ప్రజలు పూలు జల్లి, హారతులు ఇచ్చారు. రాంబిల్లిలో సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడునాయుడు అధ్యక్షతన సభ జరిగింది. కార్యక్రమంలో యాత్ర బృందంతో పాటు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతకాయల శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : యాత్రకు స్థానిక బైపాస్ జంక్షన్‌లో ఘన స్వాగతం లభించింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో మండల నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, ఎస్.బ్రహ్మాజీ, పెంటకోట సత్యనారాయణ, టెక్కలి జగ్గ అప్పారావు పాల్గొన్నారు.

ఉక్కునగరం : అగనంపూడి కూడలి వద్ద యాత్రకు ఘన స్వాగతం లభించింది. లోకనాథం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఘనంగా జాషువా జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వకళాపరిషత్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో నవయుగ చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఇగ్నో ప్రాంతీయ కేంద్రం (విశాఖపట్నం) డైరెక్టర్ డాక్టర్ జి.ధర్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కవికీ, రచయితకూ ఒక ప్రాసంగికత ఉంటుందని, దానిని ఒడిసిపట్టి ఆధునిక సమాజానికి అన్వయించగలిగితే ఆ కవి రచనలు సర్వకాలాలలో సార్వజనీనమై ప్రజల హృదయాలలో నిలిచి ఉంటాయని అన్నారు. జాషువా జీవితం అవమానాలు పేదరికంతో గడిచిందని తెలిపారు. బాధపడుతూ కూర్చోకుండా ఎలా ఎదిగారో వివరించారు.

పకడ్బందీగా జగనన్న ఆరోగ్య సురక్ష

(మొదటి పేజీ తరువాయి..) చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణులు, బాలింతలు, తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వైద్య శిబిరానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా అందించే వైద్య సేవలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. వైద్యం కోసం ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రులకు వెళ్లే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న శస్త్ర చికిత్సలను, ఉపకరణాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు, ఎఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్ కిషోర్, జివిఎంసి జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

సంగీతానుబంధ కోర్సులతో ఎయుకు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి..) విస్తృతమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకులు, ఎయు - సెయింట్ లూక్స్ ఆడియో ఇంజినీరింగ్, మ్యూజిక్ ప్రొడక్షన్ కేంద్రం నిర్వాహకులు ఆశీర్వాద్ లూక్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు, ఆచార్య టి.శోభశ్రీ, ఎయు సంగీత విభాగాధిపతి ఆచార్య ఎ.అనురాధ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE : VIZIANAGARAM
I.A. /2023 IN O.S.390/2017

Between:
Smt.Bollu Lakshmi and other
.....Petitioners/plaintiffs
And:
Smt. Bollu Ammaji and others
....Respondents/Defendants
TO:-
DEFENDANT NO 6
Smt. Narinti Chinna, W/o. Ramana,
R/o. Visakhapatnam.

NOTICE

Please take notice that the above named plaintiffs filed a suit against respondents/ defendants 1 to 6 and the defendant No.6 is tenant of the defendants 1 and 2, for partition of the plaint schedule properties into five shares and to allot one such share to the plaintiffs of the plaint schedule property and hand over vacant possession of the said property, and the same stands posted to **10-10-2023** on that day you have to appear before this Honourable court either personally or through an Advocate by **10.30 A.M** along with your documents failing which the matter will be decided in your absence as per Law.

MAJJI YOGESWARA RAO,
ADVOCATE,
VIZIANAGARAM.

IN THE HONOURABLE COURT OF THE XIIITH ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT GAJUWAKA
I.A. 760/2023 I.A. 237/2023 in O.S. 34/2022

Between:
Manchipilli Bangaramma & 5 others
... Petitioners / Plaintiff
And:
Nunna Srinivasa Rao & 6 others
. . . Respondents / Defendants
To
R-4 : Nallamati Rama Krishna,
S/o. N. Krishna Murthy, Hindu,
aged 62 years, R/at D.No. 26-22-5,
Chaitanya Nagar, Gajuwaka Mandal,
Visakhapatnam - 530026.
Respondent No. 4 / Defendant No. 4

NOTICE

Please, take notice that the above number suit is filed by the petitioner / Plaintiffs to pray the Honourable Court to pass a Decree for declaring the right, title and interest that they are the absolute owners of suit schedule property, for recovery of suit schedule property after evicting the defendants, their men and servants and put us in vacant possession. For Cancellation of the possessory sale agreement cum GPA dated 28-3-2006 registered under Document No.1362/2006, possessory sale agreement cum GPA dated 178-4-2006 registered under Document No. 1560/2006 standing in the name of 1st Defendant, possessory Sale agreement cum GPA dated 12-11-2015 registered under Document No. 5098/2015 standing in thename of 4th defendant and possessory sale agreement cum GPA dated 24-6-1999 registered under document No. 1273/1999 stand in the name of 5th defendant as they donot bind them as they are void and the same is not acquired from the rightful owner Munaparti Appanna @ Appala Naidu, to issued suitable directions to the Sub - Registrar, Gajuwaka as to the Cancellation of the deeds of D-1, D-4 and D-5 in the relevant registers, For consequential relief of permanent prohibitory injunction restraining the defendants, their men and servants from ever interfering with the peaceful possession and enjoyment of the plaintiffs suit schedule property, For mesne profits from 1-5-2019 to 1-5-2022 @ Rs. 12,000/- per month, For damages @ 30.000/- per month together with future profits on a separate enquiry and other reliefs mean while plaintiffs came to know that service os summons through the court officer to the defendants on 31-10-2022 that the 5th defendant/Malla Veera Venkata Satyanarayana Prasad has died on 9-6-2005 and the Legal Heirs and Legal Representatives of the 5th Defendant who are the proposed respondents are added as Defendants Nos 6 and 7 who isthe mother of the deceased defendant No. 5 and son of the deceased defendant No. 5 the said I.A.No. 237/2023 and same was posted to **11-10-2023** for your appearance either in person by an authorized representative at **10-30 A.M.** before the Honourable XIIIth additional District and session Judge Court at Gajuwaka, failing which the matter will be decided in your absence.

(As per the order of the Honourable XIIIth Additional District and session Judge Court at Gajuwaka)
D.N.S. GUPTHA, S.S.NAIDU
N.V.S.LATHA, Advocates
D.No. 12-15-7, Prakasraopeta,
Visakhapatnam-530002
Cell : 8096085462

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P. 1043/2022

Between:
Kum. Dusi Mani Manjeera,
Being minor rep. by her father and natural Guardian
Sri Dusi Narasimha Kishore
...Petitioner
And:
Pyla Krishna & 2 others
...Respondents

NOTICE

To,
Respondent No.1:
Pyla Krishna,
S/o. Pyla Sakuram, Hindu,
aged 46 years, R/at D.No.9-66,
Vepagunta, Visakhapatnam

Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation in a sum of **Rs.50,00,000/-** (Rupees Fifty Lakhs) for the injuries sustained by the minor in a motor vehicle accident that occurred on 30-04-2017 and other relieves etc., and the matter stands posted to **30-10-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.,** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. ARUN DEV, Advocate
Behind Hotel Taj, Maharanipeta,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P. 1048/2022

Between:
Kum. Dusi Mani Manjeera,
Being minor rep. by her father and natural Guardian
Sri Dusi Narasimha Kishore
...Petitioner
And:
Pyla Krishna & 2 others
...Respondents

NOTICE

To,
Respondent No.1:
Pyla Krishna,
S/o. Pyla Sakuram, Hindu,
aged 46 years, R/at D.No.9-66,
Vepagunta, Visakhapatnam

Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation in a sum of **Rs.50,00,000/-** (Rupees Fifty Lakhs) for the injuries sustained by the minor in a motor vehicle accident that occurred on 30-04-2017 and other relieves etc., and the matter stands posted to **30-10-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.,** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. ARUN DEV, Advocate
Behind Hotel Taj, Maharanipeta,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.388/2021 in O.S.1233/2019

Between:
Sri Padi Venkatesh
...Petitioner/Plaintiff
And:
1) Peethala Thatha Rao (died)
2) Peethala Nagamani & 2 others
...Respondents/Defendants

NOTICE

To,
R-3: Sri Peethala Varun Tej,
S/o. late Peethala Thatha Rao,
Hindu, aged about 27 years,
R/at D.No. 9-5-45,
Peethalavanipalem,
Isukathota, Visakhapatnam.
R-4: Sri Peethala Nayan Tej,
S/o. late Peethala Thatha Rao,
Hindu, aged about 24 years,
Rest-do-

Take notice that the above named petitioner/plaintiff filed the above I.A.388/2021, under Order 22 Rule 4 of CPC for adding you as legal heirs of deceased 1st respondent/defendant Peethala Thatha Rao and the matter stands posted to **09-10-2023** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **09-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
SHAIK SAFI, Advocate
MTC Palem, Akkayyapalem,
Visakhapatnam.

మహారాజశ్రీ నర్సీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 166 / 2014

పెట్ల లక్ష్మీ . . . వాది
పాటూరి అప్పారావు వగైరాలు
. . . ప్రతివాదులు

దావా సమన్లు

D-6: పిట్టా రమణమ్మ, భర్త రామారావు, లక్ష్మీ రెసిడెన్సీ, G-2, RRV పురం, గోపాలపట్నం, విశాఖపట్నం.
D-7: పిట్టా సుమాంజలి
D/o. (L) రామారావు, -Rest Do-
D-8: పిట్టా దీపక్, S/o. (L) రామారావు,
-Rest Do-

పై నెంబరు దావా సమన్లు మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా పంపినా అందనందున, మీకు యీ పేపరు ప్రకటన ద్వారా యీ సమన్లు జారీ చేయడమైనది. కావున మీరు **తే: 4-10-2023దిన ఉదయం 10-30 ని॥లకు** స్వయముగాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి దావా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

పొక్కునూరి నాగేశ్వరరావు
అడ్వకేట్,
నర్సీపట్నం నర్సీపట్నం-531116.
తే:28-09-2023 సెల్: 9290143865

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P. 1040/2022

Between:
Kum. Dusi Mani Manjeera,
Being minor rep. by her father and natural Guardian
Sri Dusi Narasimha Kishore
...Petitioner
And:
Pyla Krishna & 2 others
...Respondents

NOTICE

To,
Respondent No.1:
Pyla Krishna,
S/o. Pyla Sakuram, Hindu,
aged 46 years, R/at D.No.9-66,
Vepagunta, Visakhapatnam

Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation in a sum of **Rs.50,00,000/-** (Rupees Fifty Lakhs) for the injuries sustained by the minor in a motor vehicle accident that occurred on 30-04-2017 and other relieves etc., and the matter stands posted to **30-10-2023** for your appearance either in person or through an Advocate at **10:30 A.M.,** failing which the matter will be heard and decided ex-parte in your absence by the Hon'ble Court.

(By Order of the Hon'ble Court)
S. ARUN DEV, Advocate
Behind Hotel Taj, Maharanipeta,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
A.S. 292/2019

Between:
Smt. Vejju Sobha ... Appellant
And:
Gadu Appalanaidu & 2 others
...Respondents

NOTICE

To,
R-3: Smt. S. Satyavathi,
W/o. Srinivas,
C/o. G. Gopala Naidu,
Gadu Veedhi, 24th Ward,
Bheemunipatnam,
Visakhapatnam District.

That, you are the Respondent No.3 in the above appeal, which has been filed by the appellant herein against you and the respondents 1 and 2, Challenging the Decree & Judgment dated 16-03-2018 of the learned I Addl. Senior Civil Judge, Visakhapatnam passed in O.S. 1726/2007. The above appeal stands posted to **13-10-2023** for your appearance. You are therefore hereby called upon to appear either in person or through a duly instructed counsel, before the Hon'ble Court on **13-10-2023** at **10:30 A.M.,** failing which the above appeal will be decided in your absence as ex-parte.

(By Order of the Hon'ble Court)
V.V. RAVI PRASAD,
J.V. RAMA KRISHNA,
Advocates, Visakhapatnam

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1190/2018

Between:
Smt. Kolli Rama Lakshmi
...Plaintiff
And:
Karri Rajesh Babu (Died) &
2 others ...Defendants

SUMMONS TO THE 3rd DEFENDANT IN O.S.1190/2018 ON THE FILE OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE COURT, VISAKHAPATNAM THROUGH PAPER PUBLICATION

To,
D-3: Karri Rama Devi,
D/o. Late Bhaskara Rao,
R/at D.No.39-13-8,
Madhavadara,
Visakhapatnam-530 007.

Please take notice that the above suit was filed by the plaintiff against you and the same stands posted to **11-10-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear in the above Court either in person or through an Advocate on **11-10-2023** at **10:30 A.M** in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Order of the Hon'ble Court)
G. RAMA CHANDRA RAJU,
Advocate
Dandu Bazar,
Visakhapatnam-2.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.206/2022

Between:
Canara Bank,
Kurmannapalem Branch,
Visakhapatnam, Rep. by its
Branch Manager . . . Plaintiff
And:
M/s. Venkata Sri Surya Sweets & Home Foods, Rep. by its
Prop: Sri Juvva Raju Babu & 2 others
...Defendants

SUMMONS

To,
D-1: M/s. Venkata Sri Surya Sweets & Home Foods, Rep. by its Prop:
Sri Juvva Raju Babu, S/o. J.Tatayya,
D.No.31-8-2, Besides VSEZ Arch,
Duvvada Station Road,
Kurmannapalem, Visakhapatnam-46.
D-2: Sri Juvva Raju Babu,
S/o. J.Tatayya, Prop:
M/s. Venkata Sri Surya Sweets &
Home Foods, D.No.6-66-8,
Sramika Nagar, Chinagantyada,
Gajuwaka, Visakhapatnam-26.
D-3: Sri Juvva Veera Venata Satya Prasad, S/o. J. Rajubabu, Rest-do-

Take notice that, the above named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **30-10-2023** at **10:30 A.M**. Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Honble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

మహాధర్నాను విజయవంతం చేయాలి

కెవిపిఎస్

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉక్కునగరం : సామాజిక న్యాయం కోసం విజయవాడలో ఈ నెల 29వ తేదీన జరుగుతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కుల వివక్ష పోరాటం సంఘం ఆధ్వర్యాన పాత వడ్లపూడిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు వైటి.దాస్ మాట్లాడుతూ, దళితులపై దాడులు, అత్యాచారాలు, గ్రామ బహిష్కరణలు నేటికీ జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దళితులపై దాడులను తీవ్రతరం చేస్తున్నారన్నారు. మోడీ దివాలా కోరు విధానాల వల్ల దళితుల హక్కులపై తీవ్ర దాడి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జనరల్ సెక్రటరీ తిరికోటి చిరంజీవి, జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న, కె.అప్పారావు, ఎస్.సత్యనారాయణ, నూకరాజు, సంతోష్‌కుమార్‌రాజు, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

పిఎం.పాలెం : దళిత హక్కుల పరి రక్షణ కోసం ఈ నెల 29న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాకు తరలిరావాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి ఎంవి.ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను జివిఎంసి జోన్-2 కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం మధురవాడ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేట్ పరం చేస్తూ, గిరిజనులకు, దళితులకు, బిసిలకు రిజర్వేషన్ లేకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చే 41 సిఆర్‌పిసిని రద్దు చేయాలని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల ప్రకారం మిగులు భూమి పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టిలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సక్రమంగా అమలు చేయాలని, దీనిని 300 యూనిట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎస్ పైడితల్లి, కె.నాగరాజు, బి.వరలక్ష్మి, ఎస్.రమణమ్మ, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్లపూడిలో మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు చిరంజీవి, సుబ్బన్న

ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

మాట్లాడుతున్న ఫణికుమార్

ప్రజాశక్తి - **ఆరిలోవ :** జిల్లా టూరిజం అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ వేలీ స్కూలు వద్ద గల ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో బుధవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టూరిజం అండ్ గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్ ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ప్రాంతీయ డైరెక్టర్ ఫణికుమార్ ముఖ్యఅతిథిగా హాజరూ మాట్లాడారు. పర్యాటకం ప్రాముఖ్యతను గురించి వివరించారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేసే దిశగా అందరం కృషి చేయాలన్నారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబరులో నిర్వహించే వైజాగ్ ఉత్సవాల్లో ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ ఉత్పత్తులను ప్రదర్శించడానికి కేటాయించబడిన స్టాల్‌లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథి ద్వారా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ ప్రత్యేక ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ, టూరిజం అధికారులు బాసంత్, ఉపాధ్యాయులు ఆర్.రవి, పార్థశారథి, బి.కుమిదిని పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే రుణం

ప్రజాశక్తి -తగరపువలస : తమ బ్రాంచి ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేయనున్నట్లు ది విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ స్థానిక బ్రాంచి మేనేజర్ సిహెచ్ అపర్ణ తెలిపారు. భీమిలి మండలం చిప్పాడ, సుత్తమ్మ తల్లి గుడి వద్ద భక్తులకు బ్యాంక్ ఆధ్వర్యాన బుధవారం ప్రసాద వితరణ చేశారు. అనంతరం బ్యాంక్ ద్వారా ఖాతాదారులకు ఏ మేరకు సేవలు అందిస్తున్నదీ కర పత్రాలను పంపిణీ చేశారు. డిపాజిట్ దారుల సంక్షేమం కోసం వివిధ పథకాలను చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ రామ లింగేశ్వరరావు, సభ్యులు ఎం.గౌరి, డి.పార్వతి, డి.లీలావతి, వి.భారతి, ఎమ్‌డి ఖాదర్ ఖాన్, చిప్పాడ పంచాయతీ సర్పంచ్ వి.రమావతి తదితరులు పాల్గొన్నారు.

వికె.పాలెం

మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని విలాస్‌ఖాన్‌పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మసింగ అప్పలస్వామి (90) బుధవారం మృతి చెందారు. ఈయన 1969 నుంచి 1994 వరకు గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. 1982లో గ్రామానికి విద్యుత్ సౌకర్యం, 1986లో మద్ది నుంచి విలాస్‌ఖాన్‌పాలెం వరకు, విలాస్‌ఖాన్‌పాలెం నుంచి విజయనగరం జిల్లా జామి మండలం అన్నంరాజుపేట వరకు రహదారులు ఏర్పాటుచేయించారు. కో-ఆపరేటివ్ సహకార బ్యాంకు అధ్యక్షులుగా 1987 నుంచి 1997 వరకు పనిచేశారు. ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు అనంతుని వ్రతాలు

ప్రజాశక్తి- పద్మనాభం: పద్మనాభం గ్రామంలోని అనంత పద్మనాభ స్వామి పుట్టిన రోజు సందర్భంగా కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయంలో గురువారం అనంతుని వ్రతాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఇఒ నానాజీబాబు తెలిపారు. దీనిలో పాల్గొనదలచిన వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వ్రతంలో పాల్గొనేవారు ఉదయం 6 గంటలకు దేవాలయానికి చేరుకోవాలని పేర్కొన్నారు.

సాడి పద్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తర నియోజవర్గ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త కెకె రాజు సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం పద్మారెడ్డిని సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, ఉషశ్రీ, నాయకులు మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్కరాజుకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావుకు సింహాద్రి గ్రూప్ అఫ్ కంపెనీ చైర్మన్ సిగిలిపల్లి రవి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శిక్షణాంశాలను తరగతి గదిలో అమలుపర్చాలి :డిఇఒ చంద్రకళ

ప్రజాశక్తి -ఆనందపురం : ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు పరిచి విద్యార్థుల అభివృద్ధికి దోహదపడాలని డిఇఒ చంద్రకళ సూచించారు. ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల కాంప్లెక్స్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీరికి ఎస్‌ఎస్‌ఎ జిల్లా రిసోర్స్‌పర్సన్ శిక్షణ అందించారు. ముగింపు కార్యక్రమంలో డిఇఒ మాట్లాడుతూ, సరళమైన రీతిలో బోధన అందించడానికి శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంఇఒ గంగరాజు, కోర్స్ డైరెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు

జిఒ 7 ప్రకారం వేతనం ఇవ్వాలి : సిఐటియు

నిరసన తెలుపుతున్న క్లాప్ డ్రైవర్లు

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి క్లాప్ వాహన డ్రైవర్లకు జిఒ 7 ప్రకారం రూ.18,500 వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్‌చేశారు. క్లాప్ డ్రైవర్లు మంగళవారం చేపట్టిన సమ్మె రెండో రోజు బుధవారమూ కొనసాగింది. 7వ వార్డు కార్యాలయం, వాహనాల యార్డు వద్ద బుధవారం బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ మధురవాడ జోన్ నాయకులు ఎస్.చిన్న, కె.సన్నీ మాట్లాడుతూ, ఏడాదిగా పోరాడుతున్నా సమస్యలు పరిష్కరించకుండా వాయిదాలు వేస్తూవస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సిఐటియు మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలు, ఇతర కనీస అవసరాలు తీరాలంటే రూ.26 వేలు జీతం ఉండాలన్నారు. క్లాప్ డ్రైవర్లు సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రూ.18,500 వేతనం ఇచ్చే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి అశోక్, పి శ్రీను, బి శివ, రాంబాబు డ్రైవర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై ఎంపిపి సమీక్ష

ప్రజాశక్తి-పద్మనాభం : జగనన్న ఆరోగ్య సురక్షపై మండల కార్యాలయంలో అన్ని శాఖ అధికారులతో ఎంపిపి కె.రాంబాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి సచివాలయం పరిధిలో మెడికల్ క్యాంపుకు కనీసం 500 నుంచి 600 మంది వచ్చేటట్లు అధికారులు కృషి చేయాలని చెప్పారు. మెడికల్ క్యాంపుకు వచ్చే వారికి భోజన వసతి కూడా కల్పించాలన్నారు. రేవిడి పిహెచ్‌సి అధికారి స్వప్న మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను మండలంలో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న సచివాలయ పరిధిలో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి కూపన్లు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం.విజయకుమార్, ఎంఇఒ బాబూలాల్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ శ్రీనివాస్, ఇఒఆర్‌డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

In the Honourable Court of the District Judge cum Motor Accidents Claims Tribunal at Vizianagaram
M. O.P 18/2017

Between
Podugu Kumari and another
.....Petitioners
And
Nandi Yerri Naidu and 3 others
.....Respondents

To.
Respondent No.4
Achibabu Pyla S/o not known, aged 50 years, R/o Atchutapuram Village & Mandal, Visakhapatnam District, present Anakapalli District, Cell No. 9573556303, owner of Auto bearing No. AP31TW0947.

The petitioners filed this petition against the respondents for awarding compensation for the death of their son in motor accident and the above case posted to **04-10-2023** for your appearance. Hence you are hereby directed to appear either personally or through your counsel on that day before the above court and if fails to appear on or before **10-30 A.M on 04-10-2023,** the matter will be proceeded in your absence.

(By order of the above court)

G.Lakshmu Naidu,
Advocate, Bobbili.
Ph: 9398073770

IN THE HONOURABLE COURT OF THE XIIITH ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT GAJUWAKA
I.A. 759/2023 in O.S. 34/2022

Between:
Manchipilli Bangaramma & 5 others
... Petitioners / Plaintiff
And:
Nunna Srinivasa Rao & 4 others
. . . Respondents / Defendants
To
D-4 : Nallamati Rama Krishna,
S/o. N. Krishna Murthy, Hindu,
aged 62 years, R/at D.No. 26-22-5,
Chaitanya Nagar, Gajuwaka Mandal,
Visakhapatnam - 530026.
Respondent No. 4 / Defendant No. 4

NOTICE

Please, take notice that the above number suit is filed by the petitioner / Plaintiffs to pray the Honourable Court to pass a Decree for declaring the right, title and interest that they are the absolute owners of suit schedule property, For recovery of suit schedule property after evicting the defendants, their men and servants and put us in vacant possession. For Cancellation of the possessory sale agreement cum GPA dated 28-3-2006 registered under Document No.1362/2006, possessory sale agreement cum GPA dated 178-4-2006 registered under Document No. 1560/2006 standing in the name of 1st Defendant, possessory Sale agreement cum GPA dated 12-11-2015 registered under Document No. 5098/2015 standing in thename of 4th defendant and possessory sale agreement cum GPA dated 24-6-1999 registered under document No. 1273/1999 stand in the name of 5th defendant as they donot bind them as they are void and the same is not acquired from the rightful owner Munaparti Appanna @ Appala Naidu, to issued suitable directions to the Sub - Registrar, Gajuwaka as to the Cancellation of the deeds of D-1, D-4 and D-5 in the relevant registers, For consequential relief of permanent prohibitory injunction restraining the defendants, their men and servants from ever interfering with the peaceful possession and enjoyment of the plaintiffs suit schedule property, For mesne profits from 1-5-2019 to 1-5-2022 @ Rs. 12,000/- per month, For damages @ 30,000/- per month together with future profits on a separate enquiry and other reliefs and same was posted to **11-10-2023** for your appearance either in person by an authorized representative at **10-30 A.M.** before the Honourable XIIIth additional District and session Judge Court at Gajuwaka, failing which the matter will be decided in your absence.

(As per the order of the Honourable XIIIth Additional District and session Judge Court at Gajuwaka)

D.N.S. GUPTHA, S.S.NAIDU
N.V.S.LATHA, Advocates
D.No. 12-15-7, Prakasraopeta,
Visakhapatnam-530002
Cell : 8096085462

విద్యుత్ భారాలపై వామపక్షాల నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

విద్యుత్ భారాలపై వామపక్షాల ఆధ్వర్యాన బుధవారం పలుచోట్ల నిరసన తెలిపారు.

సీతమ్మధార : వామపక్ష పార్టీల ఆధ్వర్యాన సీతమ్మధారలోని ఎపిఇపిడిసిఎల్ సిఎండి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, ఎం.పైడిరాజు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడ బలుక్కొని విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని విమర్శించారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్ల వరకు అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వైసిపి మాట ఇచ్చి నమ్మకద్రోహం చేసిందన్నారు. ఛార్జీల పెంపు, ట్రూ అప్, సర్దుబాటు, సుంకం, ఫిక్స్‌డ్, కస్టమర్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, అదనపు డిపాజిట్లు అంటూ రకరకాల పేర్లతో భారాలు వేస్తున్నారని విమర్శించారు. ప్రతి నెలా విద్యుత్ ఛార్జీలు పెంచే విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. రైతుల ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఇస్తున్న రాయితీలకు కోత పెడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలని ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారని, అదాని తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టును కట్టబెట్టారని చెప్పారు. మీటర్లు రైతులు, వినియోగదారుల పాలిట ఉరితాళ్లుగా మారనున్నాయని వివరించారు. ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించే ప్రీపెయిడ్ విధానం ప్రవేశపెట్టి, స్మార్ట్ మీటర్లకయ్యే ఖర్చును వినియోగదారులే భరించాలని కుట్ర పన్నుతున్నారని, రాత్రిపూట వినియోగించుకునే కరెంటుకు అదనపు బిల్లులు వేసే ప్రమాదకర విధానం తెస్తున్నారని తెలిపారు.

అనకాపల్లి ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి, కార్పొరేట్లకు పూర్తిగా లొంగిపోయిందని విమర్శించారు. గతంలోని ప్రభుత్వాలు అడ్డగోలుగా బడా కంపెనీలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను సమీక్షిస్తామని మాట ఇచ్చిన వైసిపి నేడు అదే బాటలో ప్రయాణిస్తోందని తెలిపారు. గతంలో వాడుకున్న విద్యుత్‌కు తదుపరి భారం వేసే విధానాన్ని రద్దుచేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలని, విద్యుత్ సవరణ బిల్లు - 2022ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ ఆర్‌కెఎస్‌వి.కుమార్, కె.సత్యనారాయణ, వై.రాజు, పి.చంద్రశేఖర్, ఎం.కృష్ణారావు, సిఎస్.క్షేత్రపాల్, లక్ష్మణరావు, జి.రాంబాబు, ఎం.సుబ్బారావు, జిఎస్‌జె.అచ్యుతరావు, కె.సత్యాంజనేయ, బి.ఈశ్వరమ్మ, ఎమ్‌డి బేగం, రమణి, వనజాక్షి, కుమారి, దేముడమ్మ పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆపరేషన్స్ డైరెక్టర్ బి.రాధాకృష్ణమూర్తికి అందజేశారు.

తగరపువలస : సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన చిట్టివలస లేబర్ వెల్ఫేర్ సెంటర్ నుంచి తగరపువలస జంక్షన్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తగరపువలస జంక్షన్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు భాగం లక్ష్మి, కె.రాంబాబు మాట్లాడారు.

అనకాపల్లి : ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాలు రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శంకర్రావు మాట్లాడుతూ విద్యుత్ భారాలు రద్దు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఎన్ భద్రం, దొరబాబు, విజయలక్ష్మి, సిపిఎం నాయకులు గంటా శ్రీరామ్, వివి.శ్రీనివాసరావు, జి నాయనబాబు, సుభాషిణి, బి.ఉమామహేశ్వరరావు, బుగిడి నూకప్పారావు పాల్గొన్నారు.

ఐరన్ టానిక్ పంపిణీ చేస్తున్న ప్రభాకర్ తదితరులు

ప్రొటీన్ పౌడర్, ఐరన్ టానిక్ పంపిణీ

ప్రజాశక్తి -గాజువాక : రోటరీ క్లబ్ విశాఖపట్నం సౌత్ ఆధ్వర్యాన అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు ప్రొటీన్ పౌడర్, ఐరన్ టానిక్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, పౌష్టికాహార లోపం వల్ల వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకొని గర్భిణులు, బాలింతలకు రోటరీ తరుపున సహాయం చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సహాయం చేసిన జి.రామకృష్ణంరాజుకు క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శ్రీనివాసరావు, జోగారావు, చట్టి అప్పారావు, ప్రభాకర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

విజ్ఞాన్ పాఠశాలలో ఎస్ఎల్‌సి ప్రోగ్రాం

ప్రజాశక్తి -గాజువాక : జోగవానిపాలెం విజ్ఞాన్ హైస్కూల్లో స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఒకటి నుంచి ఏడో తరగతి విద్యార్థులు మాత్రమే ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంతవరకు వారు నేర్చుకున్న విద్యను ప్రాజెక్ట్ రూపంలో తయారుచేసి ప్రదర్శించారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రాజెక్టును తయారుచేశారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ కౌశిక్ పర్వీన్ అభినందించారు.

పెదగంట్యాడలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడలో బుధవారం ఏర్పాటుచేసిన జగనన్నకు చెబుదాం స్పందనలో 67 మంది కలెక్టర్ మల్లికార్జునకు వినతులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, ప్రతి బుధవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే బుధవారం గాజువాక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్‌బాబు, జోనల్ కమిషనర్ సింహాచలం, పెదగంట్యాడ తహశీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.

బాలికల భవిష్య నిధి సుకన్య సమృద్ధి యోజన

ప్రజాశక్తి -ఆనందపురం : బాలికల భవిష్యత్తు అవసరాలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతగానో దోహదపడుతుందని ఆనందపురం సబ్ పోస్ట్ మాస్టర్ ఎంఎస్‌హెచ్.కృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఎన్జీవో సంస్థ ప్లాస్టిక్ చేంజ్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాగితాలను ఏరుకుని పిల్లలను దత్తత తీసుకొని ఉచితంగా ఆనందపురం పోస్టల్ కార్యాలయంలో సుకన్య సమృద్ధి యోజన పథకం అకౌంట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ పోస్ట్ మాస్టర్ కృష్ణ మాట్లాడుతూ, పదేళ్ల లోపు బాలికలకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ.1.50 లక్షలు పలుమార్లు జమ చేసుకోవచ్చని తెలిపారు. వీటికి ఎనిమిది శాతం వడ్డీ వస్తుందని పేర్కొన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత కొంత మొత్తం డ్రా చేసుకోవచ్చని తెలిపారు. 21 సంవత్సరాలు నిండిన తర్వాత బాలికలకు మాత్రమే వడ్డీతో పాటు అసలు డబ్బులు ఇస్తారని పేర్కొన్నారు. వలస కూలీలు ఏ ప్రాంతంలోనైనా పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో జమ చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోలు సునీత, సంతోషి పాల్గొన్నారు.

నేడు ఎక్సైజ్ గొడౌన్ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం కనమాం పంచాయతీ గోరింటలో ఎక్సైజ్ శాఖ నూతన గొడౌన్ ఏర్పాటుకు గురువారం ఎక్సైజ్ శాఖ మంత్రి శంకుస్థాపన చేస్తారని ఆనందపురం మండల వైసిపి అధ్యక్షులు బంక సత్యనారాయణ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి మండలంలోని ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా కాయల జన్మదిన వేడుకలు

కాయల వెంకటరెడ్డిని సన్మానిస్తున్న కెకె.రాజు తదితరులు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఎన్నార్ఐ హాస్పిటల్ ఎదురుగా కెవిఆర్ ఎస్టేట్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, అనిల్‌కుమార్‌రాజు, సారిపల్లి గోవింద్, చొక్కాకుల లక్ష్మి, నాయకులు కర్రి మురళీ కృష్ణారెడ్డి, కెవిఆర్ కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య కాయల వెంకటరెడ్డికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ, పుట్టిరోజు వేడుకలకు వచ్చిన అభిమానులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-సీతమ్మధార : ట్రాఫిక్ నిబంధనలపై పోర్టు హాస్పిటల్ వద్ద ఆటో డ్రైవర్లకు నాలుగోవ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వాణిశ్రీ అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాగణపతి ఊరేగింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : సీతంపేట దుర్గ గణపతి ఆలయం గణనాధుని జివిఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ సారిపల్లి గోవింద్ ఆధ్వర్యాన ఘనంగా ఊరేగించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. కోలాటం, మహిళల నృత్య ప్రదర్శన, గరిడీ కార్యక్రమాలు నిర్వహించారు.

కుల గణన ప్రకటించడం సంతోషకరం

ప్రజాశక్తి-సీతమ్మధార : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కులాల ప్రతిపాదికను గణన చేస్తామని ప్రకటించడం సంతోషకరమని ఏపీ యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, నాయకులు నూకరాజు పేర్కొన్నారు. నరసింహనగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి సుజాత తదితరులు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, కుల గణన జరగాలని అనేక ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాన్ని ఏ ప్రభుత్వాలూ పట్టించుకోలేదన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందనడానికి ఈ ప్రకటన నిదర్శనమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల వారికి ఈ కులగణన ద్వారా ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సూరిబాబు, ఎస్.మంగరాజు, కన్నారావు, లక్ష్మణరావు, ఈశ్వరరావు, గోవిందరావు, సంతోష్, కృష్ణ, లోకేష్, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని నరసాపురం, తునివలస గ్రామాల్లో రైతుల నుంచి తీసుకున్న భూమికి బదులుగా ప్రభుత్వం ఇస్తున్న భూముల్లో అన్ని మౌలిక సదుపాయాలు ముందుగా కల్పించి, దానికి సంబంధించిన పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సిపిఎం నాయకులు ఆర్‌ఎస్ఎన్ మూర్తి డిమాండ్‌చేశారు. ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కె.వేణుగోపాల్ నేరెళ్లవలస పంచాయతీ పరిధిలో భూమిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ, రైతు సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి- గాజువాక : గాజువాక జంక్షన్ నుంచి 60 అడుగుల రోడ్డుకు వెళ్లే నూతన డివైడర్‌లో మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటుచేయాలంటూ అఖిల భారత మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగరపు శ్రీను పెదగంట్యాడ స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. గత ఐదేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని శ్రీను ఆవేదన వ్యక్తంచేశారు.

గోవాడ సుగర్స్ రక్షణకు మహాజన సభలో నిలదీద్దాం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి-దేవరాపల్లి

గోవాడ (చోడవరం) చక్కెర కర్మాగారం రక్షణ కోసం రైతులు ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైందని, ఈ నెల 29న జరిగే మహాజన సభలో రైతులు పాలక వర్గాన్ని నిలదీయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వి.మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లో ఉన్న ఏకైక పరిశ్రమను తమ స్వలాభం కోసం పాలక వర్గాలు పూర్తిగా నాశనం చేశాయని తెలిపారు. ఫ్యాక్టరీ పరిధిలో ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ ఉన్నా వారు ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీపై సుమారుగా 25 వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, నేడు ఫ్యాక్టరీ మనుగడ దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీ రైతులను చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో రాజకీయ నాయకులు శాసిస్తున్నారని, ఇక్కడి రైతులు తిరగబడితే అధికార పార్టీ నాయకుల గుత్తాధిపత్యం బద్దలవ్వక తప్పదని హెచ్చరించారు. గత సీజన్‌లో చెరుకు సరఫరా చేసిన రైతులకు బకాయిలు ఇంకా పూర్తిగా చెల్లించక కాకపోవడం దారుణమన్నారు. మహాజన సభలో చెరుకు బకాయిలు చెల్లించక పోతే రైతులు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రైతులకు సుమారు రూ.9 కోట్లు, కార్మికుల వేతన బకాయిలు రూ.3 కోట్లు వరకు ఉన్నాయని, కనీసం రూ 12 కోట్లు వరకు రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి ఆదుకుంటే సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. కాని ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని, దీనిపై మహాజన సభలో రైతులు పాలకవర్గాన్ని నిలదీయాలని వెంకన్న పిలుపునిచ్చారు.

ఫ్యాక్టరీని ఆదుకోవడంలో విఫలం : చెరుకు రైతు సంఘం

కె.కోటపాడు : గోవాడ ఫ్యాక్టరీకి చెందిన చెరకు రైతుల బకాయిలు, కార్మికుల వేతనాలకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదని చెరకు రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వేచలపు కాసుబాబు, సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడు బాబులు విమర్శించారు. బుధవారం వీరు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వపరంగా గోవాడ కర్మాగారానికి 25 కోట్ల రూపాయలు సహాయంగా అందిస్తామన్న హామీని మంత్రులు గాలికి వదిలేశారని విమర్శించారు. ఫ్యాక్టరీని ఆదుకోవడంలో మంత్రులు, ప్రభుత్వ విప్ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు.

రేపు గోవాడ సుగర్స్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని గోవాడ (చోడవరం) సుగర్ ఫ్యాక్టరీ సర్వసభ్య సమావేశం ఈనెల 29 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి సన్యాసినాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఫ్యాక్టరీ పర్సన్ ఇన్‌ఛార్జి, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ హాజరవుతారని పేర్కొన్నారు. రైతులు ఫ్యాక్టరీ బట్వాడా చేసిన పాస్ పుస్తకాలను తీసుకుని బహిరంగ సభకు రావాలని కోరారు.

జిపిఎస్ ప్రతులను దగ్ధం చేస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

యుటిఎఫ్ ఆధ్వర్యాన జిపిఎస్ ప్రతుల దగ్ధం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే జిపిఎస్ బిల్లును శాసనసభలో ఆమోదించడాన్ని నిరసిస్తూ బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యాన మండలంలోని మడుతూరు జంక్షన్ వద్ద ఉపాధ్యాయులు జిపిఎస్ ప్రతులను దగ్ధం చేశారు. జిపిఎస్, సిపిఎస్ వద్దు ఓపిఎస్ మాత్రమే కావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వాత్సావాయి శ్రీలక్ష్మి, నాయకులు మహిమారావు, జివిస్ ప్రకాష్, మారిశెట్టి వెంకట అప్పారావు, అరుణ, నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : ఉద్యోగ, ఉపాధ్యాయ ఆకాంక్షలకు వ్యతిరేకంగా జిపిఎస్ బిల్లును శాసనసభలో ఆమోదించడం దుర్మార్గపు చర్య అని యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్ ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్‌ను వారంలోపే రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు మాట తప్పడం దారుణమని పేర్కొన్నారు. ఓపిఎస్‌ను సాధించుకునే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



డాక్టర్ సత్యవతిని కలిసిన బొడ్డేడ లక్ష్మి నరసింహారావు

'మచ్చలేని నాయకురాలు డాక్టర్ సత్యవతి'

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజలకు సేవ చేయాలంటే వైద్య వృత్తిని గానీ, రాజకీయాలను గానీ ఎందరో ఎంచుకుంటారని, ఈ రెండింటిని సమపాళ్లలో బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు వెళుతూ మచ్చలేని ఏకైక నాయకురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి అని వైసిపి రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మి నరసింహారావు అన్నారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ఎంపీ డాక్టర్ సత్యవతిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఒక స్త్రీ సంక్షేమ వైద్యురాలిగా వృత్తిని కొనసాగించిన ఆమె, పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికై ఆ పదవికి వన్నె తీసుకొచ్చారన్నారు. ఆమెను చూసిన ఎందరో వ్యక్తులు, ఎన్నో విద్యా విభాగాల నుంచి నైపుణ్యత కలిగిన విద్యార్థులు, యువకులు, వైద్యులు, చదువుకున్నవారు, రాజకీయాల్లోకి రావడానికి అత్యంత ఉత్సాహాన్ని చూపిస్తున్నారని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కొనే ప్రశ్నలకు ఆవేశపూరితంగా సమాధానాలు ఇవ్వడం కన్నా, పనిచేసి ప్రజల మనసుల్లోకి వెళ్లాలని, ఆమె దృక్పథం, దృఢ సంకల్పం ఈరోజు అమ్మ అని పిలిపించుకునే స్థాయికి ఆమె ఎదిగారని తెలిపారు.

ఎయు 'సీమన్స్' కేంద్రంపై మీడియా సమావేశానికి సిద్ధమా?

ప్రజాశక్తి- అనకాపల్లి

రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు దమ్ము ధైర్యం ఉంటే ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్న సీమన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రానికి అఖిలపక్షాలు, ప్రజాసంఘాలతో పరిశీలించి వారి సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసేందుకు సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు సవాల్ విసిరారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము చెప్పిందే ప్రజలు నమ్మాలని గోబుల్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా అమర్నాథ్ యాక్ట్ చేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట చంద్రబాబు ప్రభుత్వం ఏమీ చేయలేదని గోబుల్స్ మంత్రి చెప్పడం, దానికి జగన్ చప్పట్లు కొట్టి వెకిలి నవ్వులు నవ్వడం దారుణమన్నారు. 2019 నవంబర్లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్కిల్లింగ్ ఇండియా పేరిట అసోచామ్ అవార్డుల ప్రకటించినా స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఏపీ అగ్రస్థానంలో నిలవగా, గోల్డ్ అవార్డుని ప్రకటించిందని, అటువంటిప్పుడు స్కిల్ ప్రాజెక్ట్ బోగస్ అని ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు భీమరశెట్టి శ్రీను, దాడి ముసలి నాయుడు, గుడాల సత్యనారాయణ, పూడి త్రినాధ్ పాల్గొన్నారు.

పులపర్తిలో రెండు ఎరువుల దుకాణాలు సీజ్

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - యలమంచిలి

"మార్కెట్, ఆర్‌బికెల్లో దొరకని ఎరువులు' బ్లాక్‌లో అధికధరలకు విక్రయం' శీర్షికన 27వ తేదీ ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని పులపర్తి గ్రామంలో ఎరువుల విక్రయించే షాపులపై బుధవారం అధికారులు దాడి చేశారు. ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్నట్లు రుజువు కావడంతో రెండు ఎరువుల షాపుల లైసెన్సులు రద్దు చేసినట్లు వ్యవసాయశాఖ యలమంచిలి అసిస్టెంట్ డైరెక్టర్ రవిప్రకాష్ తెలిపారు. వెంకట సత్యనారాయణ ట్రేడర్స్, శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్ రెండు షాపుల్ని సీజ్ చేసి వాటి లైసెన్సులు 2 నెలలు పాటు రద్దు చేయడమైందని పేర్కొన్నారు. మండలంలోని లైన్‌కొత్తూరు ఆర్‌బికెలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారి పోలిమేర మోహనరావు తెలిపారు. రెండు రోజుల్లో పులపర్తి, కృష్ణాపురం, తెరువుపల్లి, పురుషోత్తపురం, షేక్కిళ్లి పాలెం రైతు భరోసా కేంద్రాలకు ఎరువులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

నాయీబ్రాహ్మణ సంఘానికి ఎంవిఆర్ ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న ఎంవిఆర్

ప్రజాశక్తి-అనకాపల్లి

పట్టణంలోని నాయీ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. మంగళవారం స్థానిక విజయ రెసిడెన్సీలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆత్మీయ సమావేశంలో ఎంవిఆర్ పలువురితో మాట్లాడారు. అనంతరం నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులకు ఎంవిఆర్ చేతుల మీదుగా సొమ్మును అందించారు. అలాగే నరసింగరావు పేటలోని తన కార్యాలయం వద్ద ఎంవిఆర్ తనయుడు ముత్యాలు సతీష్ చేతుల మీదుగా గణపతి ఉత్సవాలకు ఆహ్వానం మేరకు బియ్యం బస్తాలు, ఆర్థిక సహాయాన్ని అందించారు. చోడవరం నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నసంతర్పణ నిమిత్తం బియ్యం బస్తాలను ముత్యాలు సతీష్ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బియ్యం అందించిన ముత్యాల సతీష్

అనాథ శరణాలయంలో రక్షిత్ జన్మదిన వేడుక

ప్రజాశక్తి-సబ్బవరం : దళిత చైతన్య సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకరరావు మనవడు 'రక్షిత్' పుట్టినరోజు వేడుకలు మండలంలోని గొట్టివాడ అనాథ శరణాలయంలోని జరుపుకున్నారు. అనాథ పిల్లల మధ్యన కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు టవల్స్, స్వీట్స్, హాట్ రక్షిత్ తల్లిదండ్రులు గొల్లపల్లి అర్జున్ కుమార్ (బాబి) హరికలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి ప్రభాకరరావు మాట్లాడుతూ తన మనవడు పుట్టినరోజు వేడుకను అనాథ పిల్లల మధ్యన జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

జిల్లాలో పర్యాటకాభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా పర్యాటక అధికారి అశోక్ తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా పట్టణంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో బొజ్జన్నకొండ, శంకరం వద్ద అభివృద్ధి పనులను చేపట్టేందుకు భారత ప్రభుత్వం, పర్యాటక మంత్రిత్వ శాఖ సవరించిన ప్రాజెక్ట్ వ్యయం రూ.732.49 లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. కొండకర్ల ఆవ, బొజ్జన్న కొండ, ఏటికొప్పాక బొమ్మలు, ఉప్మాక వెంకటేశ్వర ఆలయం, పంచదార్ల అనకాపల్లి నూకాలమ్మ, మాడుగుల మోదకొండమ్మ చోడవరం ఆలయాలు, సముద్రతీర బీచ్ లు మొదలైన ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన ప్రదేశాలు ఉన్నాయని చెప్పారు. పర్యాటక మూలంగా ఆయా ప్రాంతాలలో అభివృద్ధి, ఉపాధి రంగాలు పెంపొందుతాయని చెప్పారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఈవెంట్‌లు, పండుగలను నిర్వహించడం, టూరిజం పాలసీ 2020–25ని పునర్నిర్మించడం, పెట్టుబడి అవకాశాలపై దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో టూరిజం ప్రగతికి ఏపీ టూరిజం ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ 2020ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

ఆయుష్ మేళా ప్రారంభం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి)లో ఆయుష్ మేళా కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి సభ్యులు ఈర్లె అనురాధ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారానికి ఒక సారి హెల్త్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ గైనకాలజీ, పెడియాట్రిక్స్, సర్జరీ, ఇఎన్‌టి, కంటి వైద్యం, మానసిక వైద్యం వంటి స్పెషాలిటీ వైద్య సేవలను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీలక్ష్మి, సునీల్, నందకిషోర్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి అనురాధ

మాట్లాడుతున్న గండి నాయుడుబాబు

సహకార సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని నరింగబిల్లి సహకార బ్యాంకు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆ బ్యాంకు చైర్మన్ గండి నాయుడు బాబు తెలిపారు. పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం బుధవారం సాయంత్రం సంఘం కార్యాలయ అవతరణలో జరిగింది. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ 223 మంది సభ్యులకు కోటి 57 లక్షలు 28 వేల రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. 2022 -23 ఖర్చులు, 2023 -24 అంచనా బడ్జెట్‌కు ఆమోదించారు. డిసిసిబి నుండి వచ్చిన నిధులు 3 లక్షల 87 వేలుతో ప్రహరీ నిర్మాణం చేయడానికి సభ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బుదిరెడ్డి బాబు రావు, మజ్జి నాయుడు, సంఘం కార్యదర్శి నక్కా అచ్యుయ్య నాయుడు, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - యలమంచిలి : మున్సిపాలిటీ పరిధి 10వ వార్డు ధర్మవరంలో రోడ్డును శాశ్వత ప్రాదిపదికన విస్తరిస్తున్న నేపథ్యంలో ఆక్రమణలను బుధవారం మినీ ఎస్కవేటర్లతో తొలగించారు. గడ్డిమొక్కలు, మట్టి దిబ్బలు చెక్కి భూమిని చదును చేశారు. కమిషనర్ కె.కొండలరావు ఆదేశాల మేరకు వార్డుల్లోని ఆక్రమణలన్నీ తొలగించి బాటసారులకు అడ్డంకులు లేకుండా చేస్తున్నామని అధికారులు తెలిపారు. వార్డుల పరిశుభ్రత కోసం మరిన్ని చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది, శానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.

జోరుగా దొంగతనాలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలంలో దొంగతనాలు జోరందుకున్నాయి. మండలంలోని ఉప్పవరం గ్రామ సచివాలయంలో మంగళవారం రాత్రి కంప్యూటర్, ఫ్యాన్, టీవీ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగలు అపహరించారు. తలుపు చెక్క తొలగించి లోపలికి ప్రవేశించారు. నరేంద్రపురం గ్రామంలో ఒక రైతుకు చెందిన విద్యుత్ మోటారు రెండు రోజుల క్రితం దొంగిలించారు. చౌడపల్లి పంచాయతీ పరిధిలో రాత్రి సమయంలో కోళ్లను అపహరించారు. అచ్యుతాపురం మండల ప్రధాన కేంద్రంలో పట్టపగలు డి రాజులకు చెందిన షాపులో ఒక వ్యక్తి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డాడు. షాపు యజమానిపై దౌర్జన్యం చేశాడు.

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-దేవరాపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణతో రైతులకు ఎన్నో ఏళ్లనాటి భూ సమస్యలకు మోక్షం కలిగిందని తహశీల్దారు ఎం లక్ష్మి తెలిపారు. మండలంలోని రైవాడ గ్రామంలోని రామాలయం వద్ద జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్షణ కార్యక్రమంలో భాగంగా రైవాడ గ్రామాలకు చెందిన 824 మంది రైతులకు మంజూరైన పట్టాదారు పాస్ పుస్తకాలను బుధవారం స్థానిక సర్పంచ్ చల్లా లక్ష్మీనాయుడు, వైస్ ఎంపీపీ ఉగ్రాకుల గంగాభవాని అప్పారావు, తహశీల్దారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్లా నానాజీ, వీఆర్వోలు నాగేశ్వరరావు, నూకరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేటలో గ్రామ గ్యాంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్‌కి చెందిన వైద్యులు రోగులను పరీక్షించారు. ఈసీజీ, షుగర్, బిపి, థైరాయిడ్ కంటి సమస్యలు, గైనిక్ సమస్యలు వంటి పరీక్షలు వైద్యులు చేశారు. ఈ వైద్య శిబిరానికి గోక అనిల్‌కుమార్, జగ్గారావు మిత్రమండలి సభ్యులు సహాయ సహకారాలు అందించారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చెరువుల ఆక్రమణలను తొలగించాలి

మండల పరిషత్తు సమావేశంలో సభ్యుల డిమాండ్

మాట్లాడుతున్న ఎంపిపి నాగేశ్వరి దేవి

ప్రజాశక్తి,- బుచ్చయ్యపేట

చెరువుల ఆక్రమణలను తొలగించాలని పలువురు సర్పంచులు అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ దాకారపు నాగేశ్వరి దేవి అధ్యక్షతన మండల పరిషత్తు సమావేశం జరిగింది. మండలంలోని వడ్డాదిలో పాండవుల చెరువు ఆక్రమణకు గురైందని జెడ్పిటిసి దొండా రాంబాబు తెలిపారు. దిబ్బిడిలో సుబ్బారాయుడు చెరువు, పెద్ద మదినలో గంగరాజు చెరువు, పెద్ద మదినలో పెద్ద చెరువు, కొండపాలెంలో పెద్ద చెరువు ఆక్రమణలకు గురైనట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు. ఆక్రమణలను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. ఆర్. భీమవరం రెవెన్యూలో రెండుసార్లు భూ సర్వేలు చేపట్టినా రికార్డుల్లో తప్పులు తడకలుగా వచ్చాయని, వెంటనే సర్వేలు చేపట్టాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణ రాజు, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు కోలిమల్ల అచ్చం నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూపర్ ప్రజాప్రతినిధులదే హవా

మండల సర్వసభ్య సమావేశానికి అధిక సంఖ్యలో మహిళా ఎంపిటిసిలు, సర్పంచ్‌లకు బదులు వారి భర్తలుగాని, వారి కుటుంబంలోని పురుషులు (సూపర్ ప్రజాప్రతినిధులు) గాని హాజరయ్యారు. మహిళా ప్రజాప్రతినిధుల్లో కేవలం కొండపాలెం సర్పంచ్ ముచ్చకర్ల భవాని, బుచ్చయ్యపేట సర్పంచ్ సుంకర లక్ష్మి మాత్రమే సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎ.కొత్తపల్లి విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పిడి

ప్రజాశక్తి-దేవరాపల్లి

ఇటీవల మాకవరపాలెంలో జరిగిన ఉమ్మడి విశాఖ జిల్లా కబడ్డీ పోటీలలో అండర్ -14 బాలుర విభాగంలో కె.సూర్య ప్రకాష్, అండర్ -14 బాలికల విభాగంలో కె. భానుమతి ప్రతిభ కనబర్చి అంతర జిల్లాల పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.స్వర్ణలత తెలిపారు. ఈనెల 22, 23 తేదీలలో చీడికాడలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో ఎ.కొత్తపల్లి విద్యార్థులు ప్రతిభ సాధించారు. కబడ్డీ అండర్-17 బాలికల బాలికల విభాగంలో నియోజవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి నలుగురు బాలికలు ఉమ్మడి జిల్లాల స్థాయికి ఎంపికయ్యారు. మొత్తం 12 మంది బాలబాలికలు ఉమ్మడి జిల్లాల స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను, పాఠశాల పిడి కె.సూర్యప్రకాష్‌ను గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, హెచ్‌ఎం వై.స్వర్ణలత, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

అనకాపల్లి : పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యారు. అచ్యుతాపురం మండలం హరిపాలెంలో జరిగిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలలో గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న అల్లు ఉదయ్ కిరణ్, కిలపర్తి కుమార్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని, వ్యాయామ ఉపాధ్యాయుడు అలజంగి మదన్మోహన్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు, వార్డెన్ సుహాసిని, ఉపాధ్యాయులు రమ్య ప్రియాంక, మోతీబాయ్, ధనుంజయ కుమార్, ఘాటిరత్నం అభినందించారు.

మెడల్స్ చూపుతున్న విద్యార్థులు

వ్యాస రచన పోటీలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మానవతా విలువలు, నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యాన మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అయ్యన్న విద్యా సంస్థలలో హైస్కూల్, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సత్యసాయి భజన మండళ్ల మండల ఇన్‌ఛార్జి కన్నూరు అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాశీం, సేవాసంస్థల ప్రతినిధి కుబిరెడ్డి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

29న 'జగనన్నకు చెబుదాం'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఈనెల 29న శుక్రవారం మండల కేంద్రంలో జరుగు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు ఎం.లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో జరుగు ఈ కార్యక్రమానికి కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, అన్ని శాఖలకు సంబంధించిన జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగును నివారించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : రైతుకు అత్యంత ఆదాయాన్ని సమకూర్చే మొక్కజొన్న పంటను ఆశించే కత్తెర పురుగును నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికె జగన్నాధరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్‌లో బుధవారం రైతులు, విద్యార్థులకు కత్తెర పురుగు నివారణ యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త డాక్టర్ శ్రీధర్, ఆర్ఏఆర్ఎస్ కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.విశాలక్ష్మి మాట్లాడుతూ కత్తెర పురుగు ఆశించడం వల్ల మొక్కజొన్నకు అపార నష్టం జరుగుతుందన్నారు. దీనిని నివారించేందుకు బెంగళూరు ఎన్బిఏఐఆర్ సహకారంతో అనేక పరిశోధనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కత్తెర పురుగు సమగ్ర యాజమాన్య పద్ధతులపైన జీవ నియంత్రణ, రసాయన యాజమాన్య పద్ధతులపై రైతులకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఆర్ఎస్ శాస్త్రవేత్తలు, అనకాపల్లి, విజయనగరం శ్రీకాకుళం ప్రాంతాల నుంచి 40 మంది రైతులు, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యలపై న్యాయవాదుల ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం అనకాపల్లి జిల్లా కోర్టుల సముదాయం వద్ద అనకాపల్లి యూనిట్ ఆధ్వర్యంలో అపరిష్కృతంగా వున్న న్యాయ వాదుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. అనకాపల్లిలో నూతన కోర్టుల సముదాయం నిర్మించాలని, న్యాయ వాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, డెత్ బెనిఫిట్‌ను రూ.12 లక్షలకు పెంచాలని, లాసెస్ట్ అర్హులైన వారందరికీ చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయ వాదుల సంక్షేమ నిధికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ.75 కోట్లను వెంటనే విడుదల చేయాలని, మహిళలకు వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ధర్నాలో న్యాయ వాదులు కెవిఆర్.నాయుడు, బార్ అసోసియేషన్ సెక్రెటరీ సూరా శ్రీనివాస్, ఐఎఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు అడపా సుధాకర్, పిళ్లా హర శ్రీనివాస్, మళ్ల మాధవరావు, నూకరాజు, సురేష్ బాబు, కుసుమ, రోజా, శ్రీరామ్మూర్తి, మైఖేల్, నూకరాజు, బి రమణ, కామేశ్వరరావు, రామారావు, దొమ్మేటి అప్పారావు పాల్గొన్నారు.

ఎంపీ డాక్టర్ సత్యవతికి సత్కారం

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రముఖ బౌద్ధ క్షేత్రం బొజ్జన్న కొండ అభివృద్ధికి కృషి చేసి నిధులు రప్పించిన అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతిని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల నాగభూషణం బుధవారం ఎంపీ కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొజ్జన్న కొండ ఏ విధమైన అభివృద్ధికి నోచుకోక, పర్యాటక సందర్శకులకు, దేశ విదేశీ పర్యాటకులకు, బౌద్ధ భిక్షువులకు కావలిసిన మౌలిక వసతులు లేక ఎన్నాళ్ల గానో శిధిలావస్థకు చేరిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ సత్యవతి చొరవతో నిధులు రప్పించి బొజ్జన్న కొండ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం అభినందనీయమన్నారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని సత్యవతిని కోరారు.

సంతలో పూరిపాకలు దగ్ధం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండల కేంద్రం అచ్యుతాపురంలోని వారపు సంత ప్రదేశంలో నిర్మించిన పూరి పాకలు బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదానికి గురై కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు 3 లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. సంతలో వ్యాపారం చేసుకునే వ్యాపారులు వారి సొంత ఖర్చుతో ఈ పూరి పాకలను నిర్మించుకున్నారు.

జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి : స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం స్థానిక కొత్తపేట హైస్కూల్లో ప్రారంభమయ్యాయి. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి బోదెపు గోవిందరావు మాట్లాడుతూ స్కూల్లో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. ఆటల్లో ఏర్పడే భావోద్వేగాలు జీవితానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. అండర్ 14, అండర్ 17 విభాగంలో అనకాపల్లి, అల్లూరి విశాఖపట్నం జిల్లాల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయులు వైవి.రమణ, పిడి సిహెచ్.వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ ఎంఇఒ పి.అరుణకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, జి.నరసింహనాయుడు, ఆదినారాయణ, పిఇటి మూర్తి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం : భవన నిర్మాణ కార్మికులు కొత్తగా గుర్తింపు కార్డులు పొందడానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సత్యనారాయణ కోరారు. బుధవారం కొంతమంది కార్మికులకు ఆయన గుర్తింపు కార్డులను అందజేశారు. మాట్లాడుతూ యూనియన్ బ్యాంకులో రూ.110 చలానా తీసి ఆధార్ జెరాక్స్‌లతోపాటు ఫోటోలు చలానా డిడి తమ కార్యాలయానికి అందజేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుర్తింపు కార్డులు అందజేస్తున్న కార్మికశాఖ అధికారి

మంచినీటి కుళాయిలు ప్రారంభం

కుళాయిలను ప్రారంభిస్తున్న ఉపసర్పంచ్, ఎంపిటిసి

ప్రజాశక్తి-రోలుగుంట :మండల కేంద్రంలోని దేవాంగులవీధిలో మంచినీటి కుళాయిలను ఉప సర్పంచ్ సుర్ల నరసింహమూర్తి, ఎంపిటిసి సుర్ల రామకృష్ణ బుధవారం ప్రారంభించారు. తాగునీటి సమస్యను గుర్తించి 15వ ఆర్థిక సంఘం నిధులతో ఇంత వరకు ఏడు ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో మిగతా వీధుల్లో ఎక్కువ సమస్య ఉన్న చోట ఏర్పాటు చేస్తామని ఎంపిటిసి రామకృష్ణ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి -కోటవురట్ల: మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఎంపిడిఒ కాశీ విశ్వనాథరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యాలయం ఎదుట ప్రతిజ్ఞ చేశారు, కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి సుబ్రహ్మణ్యం, పలువురు కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం

మాట్లాడుతున్న ఎంపిపి మణికుమారి

ప్రజాశక్తి-గొలుగొండ : స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మొక్కుబడిగా సాగింది. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో . వివిధ శాఖలఅధికారులు నివేదికను చదివి వినిపించారు. గృహ నిర్మాణశాఖకు సంబంధించి అంశం మినహా మిగిలిన అంశాలపై పూర్తిస్థాయిలో చర్చలు జరగలేదు. ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వకుండా హౌసింగ్ అధికారులే పనులు చేసుకోవడంపై ఎఇ గోపిపై వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అట్టడుగు వర్గాల సాగుదార్లకు డి పట్టాలు మంజూరు చేయాలని గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు తహశీల్దార్ ఆనందరావు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఐదు కిలోమీటర్ల పరిధి వరకు డి పట్టాలు మంజూరు చేయకూడదని తెలిపారు. ప్రొటోకాల్ పాటించడంలో అధికారులు ఎవరు నియమనిబంధనలు పాటించడం లేదని ఏఎల్‌పురం-3 ఎంపిటిసి రుత్తల రామకృష్ణ అధికారులపై మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పార్టీ ఏదైనాసర్పంచ్‌లు, ఎంపిటిసిలచే కార్యక్రమాలు నిర్వహించేవారని, ప్రస్తుతం అటువంటిదేమీ లేకపోవడం శోచనీయమన్నారు. అనంతరం ఆరోగ్యం, వ్యవసాయం, విద్యుత్ తదితర అంశాలపై చర్చ సాదాసీదాగా నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, ఈఒపిఆర్‌డి రఘు, ఎఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు శిర్లపాలెం విద్యార్థిని ఎంపిక

పోతల వాగ్దేవి

ప్రజాశక్తి -ఆనందపురం : రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆనందపురం మండలం శిర్లపాలెం జడ్‌పి హైస్కూల్ 8వ తరగతి విద్యార్థిని పోతల వాగ్దేవి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు బి.సత్యం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఇటీవల జరిగిన పోటీలలో శిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మండల, నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. ఈ నెల 25న లంకెలపాలెంలో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

భీమిలి నియోజకవర్గం తరుపున రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనబోయే విశాఖ జిల్లా జట్టుకు శిర్లపాలెం విద్యార్థిని పోతల వాగ్దేవి ఎంపికైనట్లు బి.సత్యం తెలిపారు. విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శారద, విద్యాకమిటీ చైర్మన్ బి.పైడినాయుడు, సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు. భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సినగం అప్పలరాజు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

పలుచోట్ల 'బాబుతో నేను'

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ కరపత్రాల పంచుతూ టిడిపి నేతల విస్తృత ప్రచారం

గొలుగొండలో నిరసన తెలియజేస్తున్న తెలుగు మహిళలు

ప్రజాశక్తి -నక్కపల్లి : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నక్కపల్లిలో పార్టీ శ్రేణులతో కలిసి 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ, .ఏ తప్పు చేయని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని వైసిపి అకృత్యాలపై ప్రజలకు వివరించారు. పార్టీ నేతలు అడ్డూరి లోవరాజు, పెద్దిరెడ్డి రమేష్, మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ సన్యాసిరావు, మొండి నానాజీ అడ్డూరి శ్రీనివాసరావు, పచ్చిపులుసు నాగేశ్వరరావు, అల్లాడ రాము, కోసూరు శ్రీనివాసరావు, నడిగట్ల రమణ పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని కొత్త ఎల్లవరం పంచాయతీ రాజుపేట, కరక, జిల్లెడుపూడి గ్రామాలలో సర్పంచ్ కొల్లు రాంబాబు, టిడిపి సెక్రెటరీ గొరిపాటి చినబాబులు ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ యువకులు, మహిళలు పెద్దఎత్తున నిరసన చేపట్టారు. సైకో జగన్ పోవాలి, చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు కొల్లి గోవిందరావు, కొత్త ఎల్లవరం పంచాయతీ పార్టీ అధ్యక్షుడు శివకుమార్, గ్రామ ఉపాధ్యక్షులు తామరాన నాగరాజు, పార్టీ నాయకులు చింతి శేషుకుమార్,,లోకవరపు సత్యనారాయణ, కన్నూరి తల్లిబాబు, కన్నూరి లోవరాజు, గొర్ల లక్ష్మణ్, వార్డు మెంబర్లు సోమనాయుడు, జనసేన నాయకులు లోకవరపు బుజ్జి, గొరిపాటి లోవబాబు పాల్గొన్నారు.

సీతమ్మధార : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి నేత చిక్కాల విజయ్‌బాబు ఆధ్వర్యాన ఉత్తర నియోజకవర్గం జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం 43వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ అధ్యక్షతన ఐస్ గడ్డలపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈతలపాక సుజాత, కుట్టా కార్తీక్, సనపల వరప్రసాద్, అక్కిరెడ్డి జగదీష్, వాసుపల్లి రాజు, బొడ్డేపల్లి లలిత, జాన్, ధనాజీ గౌడ్, యాగాటి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

భీమునిపట్నం : భీమిలి టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం నాటికి 18వ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, నాయకులు గంటా నూకరాజు, గంటా అప్పలకొండ, టి.సూరిబాబు, గాడు అప్పలనాయుడు, వానపల్లి సత్య, జగన్నాథం, గణేష్‌రెడ్డి, పాసి త్రినాథ్‌కుమార్ పాల్గొన్నారు.

సింహాచలం: సింహాచలం ప్రధాన కూడలి వద్ద బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ నరసింహం, నాయకులు పంచదార శ్రీనివాసరావు, పాసర్ల ప్రసాద్, బంతి శ్రీను, ఎంకె.గోపాల్, రౌతు రాంబాబు, అవినాష్, బున్ని, పట్నాలు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సాలిపేట రామాలయం నుంచి బాబుతో మేము కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోటవీధి వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జీ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే అధికార వైసిపి చంద్రబాబును అరెస్టు చేసిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎంవివి.ప్రసాద్, పార్టీ 30వ వార్డు అధ్యక్షులు సిఎం.రమణ పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో మోడీ, కెసిఆర్, జగన్ మాస్కులు ధరించి వినూత్న నిరసన తెలిపారు. చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అరెస్ట్ చేశారని, ఈ అరెస్టు వెనుక ప్రధాని మోడీ, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నారని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి ఆరోపించారు. కార్యక్రమంలో కార్యదర్శి గణగళ్ల సత్య, కేదారి లక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి : చంద్రబాబుపై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులను వ్యతిరేకిస్తూ బుధవారం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యాన ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు, విద్యార్థులకు, మహిళలకు కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు పచ్చికూర రాము, ఆళ్ళ రామచంద్ర రావు, కాండ్రేగుల సతీష్ కుమార్, సత్య రమేశ్, సూరి సతీశ కుమార్, గైపూరి త్రినాథ్, షేక్ ఖాదర్ పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మండలంలోని కొండపాలెం గ్రామంలో బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మచ్చకర్ల భవాని, పార్టీ నాయకులు మచ్చకర్ల తాతీలు పాల్గొన్నారు.

కశింకోట : చంద్రబాబు తిరిగి రాజ్యాధికారం చేపట్టాలని శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో బుధవారం హోమాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు మళ్ల సురేంద్ర, ప్రసాద్, త్రినాథ్, జెర్రిపోతులు నూకు నాయుడు, మాజీ సర్పంచ్‌లు కర్రి దుర్గునాయుడు, మేడిశెట్టి వెంకట రమణ పాల్గొన్నారు

మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక బదిలీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం మున్సిపాలిటీ కమిషనర్ కనకారావును ఆకస్మిక బదిలీ చేశారు. మున్సిపాలిటీలో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న కమిషనర్, పాలకవర్గానికి, ప్రజలకు సహకరించడం లేదంటూ ప్రతి కౌన్సిల్ సమావేశంలోనూ కౌన్సిలర్లు నిలదీస్తూనే ఉన్నారు. అభివృద్ధికి ఏమాత్రం సహకరించలేదని, సిబ్బందికి జీతాలు సక్రమంగా చెల్లింపునకు ఇష్టపడలేదని అధికారులు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. నిధుల దుర్వినియోగం, నర్సీపట్నంలో పారిశుధ్యంపై కనీసదృష్టి పెట్టలేదని కమిషనర్‌పై ఆరోపణలున్నాయి. గత నెలలో భవన యజమానులతో అసహనం వ్యక్తం చేస్తూ కమిషనర్ మాట్లాడడం అప్పట్లో చర్చనీయాంశమైంది. కొద్దిరోజులు కిందట పాలకవర్గం సభ్యులు వైస్ చైర్మన్లపై ఆయన చిర్రుబుర్రులాడటం విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలో కమిషనర్ కనకారావు బదిలీ ప్రాధాన్యత సంతరించుకుంది. నేతలు ఒత్తిడి మేరకు ఆకస్మిక బదిలీ జరిగిందన్లి తెలుస్తోంది.కొత్త కమిషనర్‌గా పి.రవిబాబును నియమించారు.

మురుగు కాలువల పరిశీలన

మురుగు కాలువలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని ఏఎల్ పురం మేజర్ పంచాయతీ బిసి కాలనీలో మురుగునీటి కాలువలను బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సుదర్శన, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ సమస్యపై గొలుగొండ స్పందనలో జిల్లా కలెక్టర్, డిపిఒలకు ఫిర్యాదు చేయడంతో, వారి ఆదేశాల మేరకు అధికారులు పరిశీలించారు. మురుగునీరు పోయేలా డ్రైనేజీ నిర్మాణానికి కొలతలు వేసి నిధులకై జిల్లా ఉన్నతాధికారుల నివేదిస్తామని తెలిపారు.

అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే చర్యలు

ప్రజాశక్తి -రావికమతం: వినాయక నిమజ్జనం ఊరేగింపులో ఆశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని ఎస్ఐ ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులను నమోదు చేస్తామన్నారు. మద్యం మత్తులో అల్లర్లు చేయడం, అమ్మాయిలు, హిజ్రాలతో అసభ్యకర నృత్యప్రదర్శనలు ఏర్పాటు చేస్తే కేసులు తప్పవన్నారు ప్రశాంత వాతావరణంలో గణనాథుని నిమజ్జనాలను పూర్తి చేయాలని సూచించారు.

అప్పన్నను దర్శించిన ఐఎఎస్ అధికారి

ప్రజాశక్తి-సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహ స్వామిని బుధవారం యానిమల్ హస్‌బెండరీ కమిషనర్ అభిజిత్ మిత్ర (ఐఎఎస్) దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారిని ఆలయ అధికారులు సాలువతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.01 కోట్లు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం దేవస్థానం ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో లెక్కించారు. గడిచిన 35 రోజుల్లో సమర్పించిన కానుకలను లెక్కించగా నగదు రూ.2,01,87,656, బంగారం 136 గ్రాములు, వెండి 15 కిలోల 250 గ్రాములు, వివిధ దేశాలకు చెందిన డాలర్లు, కరెన్సీ నోట్లు లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. సరాసరి ప్రతిరోజూ స్వామికి రూ.5,76,790 లభించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఎఇఒలు రమణమూర్తి, నరసింహరాజు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సమస్యలపై డోలీ మోతతో నిరసన

'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్‌కు వినతి

డోలీ మోస్తూ నిరసన తెలియజేసేందుకు వచ్చిన గిరిజనులు

ప్రజాశక్తి-రోలుగుంట : మండలంలోని కొండశిఖర లోసింగి, కొత్తలోసింగి, పెద్దగరువు, పిత్రిగెడ్డ గ్రామస్తులు తాము అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై డోలీ మోత ద్వారా రోలుగుంటలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణకు వచ్చిన జిల్లా కలెక్టర్ రవిసుభాష్, జెసి జాహ్నవి, ఇతర అధికారులకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో 280 మంది ఆదివాసి కొండ గిరిజనులు జీవిస్తున్నారన్నారు. నాలుగు గ్రామాల్లోని 50 గిరిజన కుటుంబాలకు లోసింగి గ్రామంలో సర్వే నెంబర్ 18, 19లో 1.13 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి, జగనన్న కాలనీ లేఅవుట్లు ఏర్పాటు చేసినా, అక్కడకు వెళ్లేందుకు రోడ్డుగానీ, ఇతర సౌకర్యాలను కల్పించక పోవడంతో ఇళ్ల నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారన్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో కొండపైకి నాలుగు కిలోమీటర్లు నడిచి సిమెంటు, ఇనుము, రాయి, ఇసుక తీసుకువెళ్లలేని పరిస్థితి ఉందని, వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో 42 మంది స్కూలు విద్యార్థులున్నారని,నాలుగు కిలోమీటర్లు నడిచి రత్నంపేట పంచాయితీ పరిధిలో వైబి.పట్నం పాఠశాలకు వెళ్లలేక చదువుకు దూరమౌతున్నారని వివరించారు. గ్రామంలో ఉన్న 30 మంది చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో విద్యుత్, తాగునీరు, పలువురికి ఓటుహక్కు, అటవీ భూములకు ఆర్ఒఎఫ్ఆర్ పట్టాల పంపిణీ, పనసలపాడు రెవెన్యూ పరిధిలో గిరిజనులు జిరాయితీ పట్టా భూముల్లో గిరిజనేతరులకు ఇచ్చిన పట్టాల రద్దు వంటి సమస్యలపై విన్నవించారు.

సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్, దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రోలుగుంట ప్రత్యేక అధికారికి ఆదేశించారు. త్వరలో ఆయా గ్రామాలను పర్యటిస్తానని కలెక్టర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో 20 గ్రామాల ఆదివాసి గిరిజనులతోపాటు గిరిజన సంఘం నాయకులు కిల్లో నరసయ్య, సేదరి వెంకటరావు, కిల్లో నాగేష్, కిల్లో కొండబాబు ఆదివాసి మహిళలు పాల్గొన్నారు

399 అర్జీలు

రోలుగుంట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలపై గ్రామాల నుంచి ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడుతుండడంతో, వారికి చేరువగా స్పందన చేపట్టాలనే ఉద్దేశ్యంతో ప్రతివారంలోనూ రెండు మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 399 అర్జీలు వచ్చాయన్నారు. మండలంలో గిరిజన ప్రాంతం నుండి వచ్చిన సమస్యను స్పెషల్ ఆఫీసర్ ప్రసాదరావుకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో జేసి జాహ్నవి, ఆర్‌డిఒ జయరాం, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రసాదరావు, తహశీల్దార్ కె.వరహాలు, ఎంపిడిఒ ప్రభాకర్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

స్పందనలో వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రవిసుభాష్

ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ గౌరవాధ్యక్షులు కె.రాఘవేంద్ర రెడ్డి, అధ్యక్షులు బి.రవికాంత్ కోరారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు సొసైటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రిడిటేషన్ కలిగిన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తామంతా ఒక సొసైటీగా ఏర్పాటయ్యామని తెలిపారు. 18 ఏళ్లుగా విశాఖలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదన్నారు. సమస్యపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సొసైటీ సలహాదారు పి.సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కె.పరశురాం, డి.మురళీకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు ఎస్.అనూరాధ, ఎం.చిట్టిబాబు, బందరు శివప్రసాద్, పి.శ్రీనివాసరావు, యువి.భాస్కరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఎ.రావు, బొప్పన రమేష్, కోశాధికారి ఆలపాటి శరత్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు ఆర్.రామచంద్రరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 'సెయింట్ ఆన్స్' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అండర్-17 విభాగంలో నర్సీపట్నం సెయింట్ ఆన్స్ స్కూల్‌కు చెందిన ఎస్ అప్పలనాయుడు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ యాలిన్ తెలిపారు. స్కూల్ గేమ్స్‌లో భాగంగా జోన్, జిల్లాస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన అప్పలనాయుడును పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ యాలిన్, ప్రిన్సిపాల్ రెజులా, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్, దానం, జేసుదాస్ అభినందించారు.

పంటల నమోదు పరిశీలన

ప్రజాశక్తి - రావికమతం : మండలంలోని కవగుంట గ్రామంలో ఆర్‌బికె ఇంచార్జ్ మాధురి ఆధ్వర్యంలో ఈ-క్రాప్, పంటల నమోదు కార్యక్రమాన్ని సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు పరిశీలించారు.. గ్రామంలో 185 ఎకరాలకు గాను 78 మంది రైతుల పేరిట పంటల నమోదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పంటల నమోదు ఆధారంగా భవిష్యత్‌లో సున్నా వడ్డీ రాయితీ, పంట ఇన్సూరెన్స్, గిట్టుబాటు ధర, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పనిముట్లు, రైతు భరోసా, పిఎం కిషాన్ వంటి ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందవచ్చన్నారు. రైతులు విధిగా తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

తెలుగు మహిళ అధ్యక్షురాలికి సత్కారం


మాజీ ఎమ్మెల్యే అనితను సత్కరిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -కోటవురట్ల: తెలుగుదేశం పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యురాలిగా తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితను నియమించడంపై కోటవురట్ల మండలం టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జానకి శ్రీను ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాశీనాయుడు, లింగన్న నాయుడు, తిరుమల రావు, సుంకర బాబ్జి, సూర్య ప్రకాష్, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దబొడ్డేపల్లిలో పశు విజ్ఞాన బడి

పాడి రైతులతో మాట్లాడుతున్న ఎడి రాంబాబు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :పెద్ద బొడ్డేపల్లి రైతు భరోసా కేంద్రంలో బుధవారం స్థానిక పశుసంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డబ్బు రాంబాబు ఆధ్వర్యంలో పాడిరైతులకు పశువిజ్ఞానబడి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో పశువైద్య సేవలు, టిఎంఆర్ దాణా పంపిణీ, దాని ప్రాముఖ్యత, పాడి పశువుల పెంపకం, లేగ దూడల పోషణ, చూడి పశువుల సంరక్షణ, సంచార ప్రభుత్వ పశువైద్యం, అంబులెన్స్ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.

పిహెచ్‌సిని అప్‌గ్రేడ్ చేయాలి

ప్రజాశక్తి -కొత్తకోట :రావికమతం మండల కేంద్రంలోని పిహెచ్‌సిని 30పడకల సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేసి, వైద్య సేవలు మెరుగుపరచాలని చోడవరం జనసేన ఇన్‌ఛార్జ్ పివిఎస్ఎన్ రాజు డిమాండ్ చేశారు అలాగే సాంఘిక సంక్షేమ, బిసి సంక్షేమహాస్టళ్లలో సౌకర్యాలను మెరుగు పరచాలన్నారు. బుధవారం కొత్తకోట పిహెచ్‌సితోపాటు స్థానిక ఎస్‌సి బాలికలు, బిసి బాలికలు, ఎస్‌సి బాలుర హాస్టళ్లను జనసేన నేతలు, కార్యకర్తలతో కలిసి కలసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కొత్తకోట పిహెచ్‌సిపై 34 గ్రామాల ప్రజలు వైద్యసేవలకు ఆధారపడి ఉన్నారన్నారు. బాలికల హాస్టల్ నిర్మాణం పూర్తి చేయాలని, బాలికల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు.కొత్తకోట ఎస్‌సి బాలుర హాస్టల్‌లో మరుగుదొడ్ల నిర్వహణ సరిచేయాలన్నారు. విద్యార్థుల కోరిక మేరకు రూ ఐదు వేల విలువైన ఫ్యాన్‌లను విరాళం గా అందజేస్తానని హామీ ఇచ్చారు నియోజకవర్గ స్థాయి సమస్యలపై నివేదిక తయారు చేసి జనసేన రాష్ట్ర శాఖకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మైచర్ల నాయుడు, కిషోర్,బాబురావు, పరమేష్,దొరబాబు, మహారాజు, శివ పాల్గొన్నారు.

దిశా సఖి వన్ స్టాప్ సెంటర్ ఉద్యోగులకు వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దిశా సఖి వన్ స్టాప్ సెంటర్‌లో పని చేస్తున్న 14 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు తక్షణం 11 నెలల వేతన బకాయిలను చెల్లించాలని సిఐటియు విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేతన సమస్యపై పలుమార్లు కలెక్టర్‌ను, డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడును, మంత్రి అమర్‌నాథ్‌ను, ఎంపీ జివిఎల్.నరసింహారావులను కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. మహిళలకు ఎంతో మేలు చేసే దిశ సఖి వన్ స్టాప్ సెంటర్‌ను నడపడం నేడు ఎంతో కష్టంగా ఉందన్నారు. ఆటో ఛార్జీలకు కూడా సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి జీతాలు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పేదల కోసం కులమతాలకతీతంగా నిరంతర సేవా కార్యక్రమాలను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్ వనిత కెసిజిఎఫ్ వైజాగ్ ఫెమినా నిర్వహిస్తున్నట్లు జనసేన విశాఖ దక్షిణ నియోజకవర్గం నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. బుధవారం అల్లిపురంలోని కార్యాలయంలో వదూ సేవా కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత కెసిజిఎఫ్ వైజాగ్ ఫెమినా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేద చిరు వ్యాపారస్తులకు పది తోపుడు బండ్లను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వివన్ డైమండ్ స్టార్ కెసిజిఎఫ్ పాలకుర్తి గాయత్రి అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు తాము చేసిన బహుముఖ సేవలను వివరించారు. కార్యక్రమంలో ఎస్.సుభద్ర, సిహెచ్.గాయత్రీ దేవి, కెవి.సూర్య కుమారి, బివి.పద్మావతి, సావిత్రి, వంకాయల నిర్మల, కందుల నళినీదేవి పాల్గొన్నారు

ఆరోగ్య సురక్ష శిబిరాలను జయప్రదం చేయాలి

నక్కపల్లిలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కోటవురట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 30నుంచి చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను విజయవంతం చేయాలని ఎంపిడిఒ కాశీ విశ్వనాధరావు అన్నారు బుధవారం ఆయన తంగేడు సచివాలయాన్ని సందర్శించారు. తంగేడులో లాంఛనంగా నిర్వహించారు ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది కేంద్రాన్ని సందర్శించారు

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల షెడ్యూల్

మండలంలోని 18 సచివాలయాల పరిధిలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాల షెడ్యూల్‌ను ఎంపిడిఒ వెల్లడించారు. వచ్చేనెల 4న కోటవురట్ల-1, 5న ఆర్సి పాలెం, 6న పాములవాక, 7న సుంకపూర్, 9న బోడపాలెం, 10న పందూరు, 12 కోటవురట్ల-2, 16న రాజుపేట, 18న లింగాపురం, 19న చౌడవాడ, 20న కైలాసపట్నం, 21న అన్నవరం, 25న కెవి పూడి, 26న ఎండపల్లి, 27న బికె.పల్లి,28న చిన్న బొడ్డేపల్లి,31 పి కొత్తపల్లి, సచివాలయాల్లో నిర్వహిస్తా మన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో సర్వే పూర్తిచేసి, రోగులను గుర్తించామన్నారు. డాక్టర్ సంతోష్ కుమార్, ఇఒపిఆర్‌డి సుబ్రహ్మణ్యం, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందరావు, గ్రామ కార్యదర్శి సంతోషి పాల్గొన్నారు.

నక్కపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో ఎంపిపి రత్న అధ్యక్షతన సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలపైప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు..గొడిచెర్ల పిహెచ్‌సి వైద్యాధికారిణి సుకన్య మాట్లాడుతూ గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వేలు చేసి, ఏదు రకాల వ్యాధిగ్రస్తులను గుర్తించి, ఆరోగ్య యాప్ ద్వారా వారికి టోకెన్లు ఇచ్చారన్నారు. జగనన్న సురక్ష వైద్యశిబిరాల్లో వారికి సేవలను అందిస్తారన్నారు. జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, వైస్ ఎంపిపిలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, తహశీల్దార్ అంబేద్కర్, ఎఒ సీతారామరాజు ,ఎంఇఒ కె.నరేష్, పాల్గొన్నారు.

29న రావికమతం మండల సమావేశం

ప్రజాశక్తి - రావికమతం : రావికమతం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29న నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వెంకన్న బాబు తెలిపారు మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎంపిపి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు ఉంటాయని, పూర్తి సమాచారంతో మండల సభకు రావాలని సూచించారు.